**పత్రికాప్రకటన** **కాకినాడ, 19.11.2018**

డిశంబరు 5న పేదరికం పై గెలుపు - రెండవ విడత మెగా రుణమేళా నిర్వహణకు సంక్షేమ కార్పొరేషన్లు, బ్యాంకర్లు సమాయత్తం కావాలని జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా కోరారు.

సోమవారం సాయంత్రం కలెక్టరేట్ కోర్టు హాలు నుండి జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా జిల్లా, డివిజన్, మండల అధికారులు, బ్యాంకర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఉపాధి హామీ పథకం సమన్వయ పనులు, సంక్షేమ కార్పొరేషన్ రుణాల జారీ ప్రగతి, వ్యవసాయ, వైద్య శాఖల అంశాలపై సమీక్షించి ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆదరణ-2 పథకం ద్వారా జిల్లాలో 40 వేల మంది లబ్దిదారులకు వృత్తి పనిముట్ల పంపిణీ లక్ష్యానికి గాను ఇప్పటి వరకూ టూల్స్ సెలక్షన్ 23,400 యూనిట్లు పూర్తికాగా, వీటిలో సుమారు 15 వేల యూనిట్లకు డాక్యమెంటేషన్ ఆన్‌లైన్ అప్‌లోడింగ్ పూర్తియిందని, టూల్స్ సెలక్షన్, అప్‌లోడింగ్ ప్రక్రియలను ఈ వారంలో ముమ్మరం చేయాలని ఆయన ఆదేశించారు. ఇందుకు అవసరమైతే అదనపు సిబ్బందిని తాత్కాలిక పద్దతిలో నియమించాలన్నారు. అలాగే జిల్లాలో చేపట్టిన సాలిడ్ వేస్ట్ మేనేజిమెంటు కేంద్రాలు, సోక్ పిట్‌ల త్రవ్వకాలు అన్నిటినీ డిశంబరు 15లోపున పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ మూడు అంశాలను ప్రత్యేక ప్రాధాన్యతగా చేపట్టాలని, వాటి ప్రగతిని ప్రతి రోజు టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్షిస్తామని తెలిపారు. ఉపాధి హామీ పథకం ద్వారా నిర్వహిస్తున్న కన్వర్జన్సీ పనులకు కొన్ని శాఖలలో ఇంకా కొనసాగుతున్న చెల్లింపులు జాప్యాన్ని నివారించాలని ఆదేశించారు. పంచాయితీ రాజ్ శాఖ ద్వారా చేపట్టిన గ్రామ సంతలు, ఫుడ్ గ్రెయిన్ స్టోరేజి స్ట్రక్చర్లు, అంగన్‌వాడీ భవనాలు, భూగర్భ డ్రయినేజిలు, సిసి రోడ్లు, సర్వశిక్షాభియాన్ ద్వారా నిర్మిస్తున్న పాఠశాల ప్రహరీగోడలు, అటవీశాఖ ద్వారా చేపట్టిన చెక్‌డామ్‌లు, పశు సంవర్థక శాఖ ద్వారా గోకులం షెడ్‌లు, ఐసిడిఎస్ ద్వారా న్యూట్రీ గార్డెన్‌ల అభివృద్ధి పనులను ప్రస్తుత వారంలో మరింత వేగవంతం చేయాలని ఆదేశించారు. జిల్లాలో రైతులు ఖరీఫ్ పంటలను సత్వరం ముగించుకుని, ముందస్తు రబీ నాట్లకు సిద్ధం కావాలని ఆయన కోరారు. ప్రతి గ్రామంలో ఒక సఫాయి కర్మచారికి వ్యర్థాలను తరలించే పవర్ ఆటో, ప్రతి మండలంలో ఒక సఫాయి కర్మచారికి డ్రైయిన్స్ క్లీనర్, ట్రాలీతో ట్రాక్టర్ యూనిట్ పంపిణీ చేసేందుకు లబ్దిదారులను ఎంపిక చేయాలని ఈడి ఎస్‌సి కార్పొరేషన్, యంపిడిఓలను కోరారు. అలాగే చర్మకారులకు కాబ్లర్ టూల్స్ కిట్స్ పంపిణీకి ఎస్‌సి లబ్దిదారుల ఎంపిక చేయాలని సూచించారు. సబ్‌కి యోజనా, సబ్‌కా వికాస్ కార్యక్రమాల కొరకు ఫెసిలిటేటర్లు, ఫ్రంట్‌లైన్ వర్కర్లను నియించాలని డిపిఓకు సూచించారు. రెండవ విడత పేదరికం పై గెలుపు మెగా రుణమేళా కార్యక్రమాన్ని డిశంబరు 5న నిర్వహించేందుకు ప్రతిపాదించామని, ఇందుకు సంక్షేమ కార్పొరేషన్‌లు, బ్యాంకులు ముందస్తు ప్రణాళికతో సంసిద్ధం కావాలన్నారు. 2016-17, 2017-18 సంవత్సరాల యూనిట్లు అన్నీ ఈ విడత గ్రౌండ్ కావాలని, అలాగే 2018-19 సంవత్సర యూనిట్లు పెద్దసంఖ్యలో పంపిణీ కావాలని ఆయన ఆదేశించారు. గత వారం జిల్లాలో ఎక్కడా మాతామరణాలు సంభవించక పోవడం పట్ల జిల్లా కలెక్టర్ హర్షం వ్యక్తం చేశారు.

ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ సిహెచ్.సత్తిబాబు, డిఎఫ్ఓ నందని సలారియా, డిఆర్ఓ ఎస్‌విఎస్ సుబ్బలక్ష్మి, సిపిఓ రత్నబాబు, బిసి కార్పొరేషన్ ఈడి యం.జ్యోతి, ఎస్‌సి కార్పొరేషన్ ఈడి డేవిడ్‌రాజు, హౌసింగ్ పిడి పి.వీరేశ్వరప్రసాద్ వివిధ శాఖల జిల్లా అధికారులు, డివిజన్, మండల అధికారులు, బ్యాంకర్లు పాల్గొన్నారు.

(సమాచార శాఖచే జారీ)